జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## స్టేట్ రౌండప్

STATE ROUNDUP

గురువారం | 19 | జూన్ | 2025 | పేజీలు: 12


## రైతులకు ఉచితంగా కంది విత్తనాల పంపిణీ

### రైతు భరోసా సహాయంతో పాటు విత్తనాలు కూడా

### తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

2





# అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందియ్యాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే టీఆర్ఆర్

**పరిగి, జూన్ 18 (ప్రజాజ్యోతి):** ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్ మోహన్ రెడ్డి బుధవారం పరిగి మున్సిపాలిటి సంబంధించిన ఇందిరమ్మ 299 ఇళ్ల ప్రొసీడింగ్లను అందించారు. పేదవారికి సొంత ఇంటి కల నిజం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అరుణ ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు కట్టియాలనే లక్ష్యంతో మొదటి విడతగా నియోజకవర్గానికి 3500 ఇండ్లను ఇవ్వడం జరుగు తుందని, ఈ విడతలో ఇందిరమ్మ ఇండ్లు రాని వారికి రెండో విడతలో కచ్చితంగా అందిస్తామని తెలిపారు. ఇప్పటికే రెండు కోట్ల రూపాయలతో సిసి రోడ్లు ఏర్పాటు చేయడం జరిగిందని. త్వరలో 25 కోట్ల రూపాయలతో డ్రైనేజీ మరియు సిసి రోడ్ ..మిగతా 2లో

# ఆస్పత్రిని నిర్మించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, జూన్ 18 (ప్రజా జ్యోతి):** నియోజకవర్గంలోని కెపిహెచ్బిలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిధులు మంజూరైన 100 పడకల ఆసుపత్రికి ఇప్పటివరకు నిర్మించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కెపిహెచ్బి డివిజన్ లోని పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి అధికారులతో సమీక్షించారు. ముందుగా ఐదో ఫేస్ వద్ద, మలేషియన్ టౌన్షిప్ ప్రాంతంలో డ్రైనేజ్ సమస్యను ప్రజలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు దృష్టికి తీసుకురాగా ఇరుపక్షాల వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా డ్రైనేజ్ ..మిగతా 2లో



# మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యం

### ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



**బషీరాబాద్ జూన్ 18 ప్రజా జ్యోతి:** మహిళలు హార్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికరత సాధ్యమని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు. బషీరాబాద్ మండల కేంద్రంలో బుధవారం రోజు ఎస్సీ కార్పొరేషన్ ఎస్ఆర్ డి ఎస్ ఆధ్వర్యంలో మూడు నెలలు ఉచిత శిక్షణ పూర్తి చేసుకున్న 70 మంది ఎస్సీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు, సర్టిఫికెట్స్ తెలంగాణ అల్పసంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ ఇందిరమ్మ అల్ప సంఖ్య క మహిళా శక్తి, రేవంతన్న భరోసా పథకం ద్వారా 18 మంది ..మిగతా 2లో

# భూసమస్యలకు భూభారతితో శాశ్వత పరిష్కారం

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

### రెవెన్యూ సదస్సును పరిశీలించిన ఎమ్మెల్యే

**చేవెళ్ల జూన్ 18(ప్రజా జ్యోతి):** భూ సమస్యలకు భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులతో శాశ్వత పరిష్కా రం లభిస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని కుమ్మెర ఎన్కెపల్లి తలారం గ్రామాలలో ఎమ్మార్వో, నయాబ్ తాసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కుమ్మెర గ్రామంలో 37 దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. కుమ్మెర ..మిగతా 2లో



## అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందియ్యాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**మొదటి పేజీ తరువాయి...**

పనులను ప్రారంభిస్తామని తెలిపారు. పరిగి మునిసిపాలిటి అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నానని ఎమ్మెల్యే తెలిపారు. పేదవారికి ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా ఉందని, మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ఉచిత బస్సు వడ్డీ లేని రుణాలు సన్న బియ్యం 500 కే గ్యాస్ సిలిండర్ ఇందిరమ్మ ఇల్లు ఇలాంటి ఎన్నో పథకాలు అందిస్తున్నామని అన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా ఇప్పటికే రైతు రుణమాఫీ అలాగే రైతు భరోసా అందించామని వర్షాకాలం రైతుల పెట్టుబడి సహాయ కొరకు ఇప్పటికే రైతుల ఖాతాలలో రైతు భరోసా ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా వేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా 84 లక్షల రూపాయలతో బాల సదనం భవనం ప్రారంభోత్సవం తోపాటు పలు వార్డులలో ఎమ్మెల్యే నిధులతో నిర్మించినటువంటి సీసీ రోడ్డులను ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు పరశురాం రెడ్డి, ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, కమిషనర్ వెంకటయ్య, నాయకులు లాల్ కృష్ణ, హనుమంతు ముదిరాజ్, ఏయంసి వైస్ చైర్మన్ అయూబ్, నాయకులు అశోక్, అక్బర్, చిన్న నరసింహులు, మహిపాల్, మాణిక్యం, ఆనం ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్, మల్లేష్, వెంకటేష్, ఏజాజ్, వెంకటేష్, శ్రీధర్ రామకృష్ణ రెడ్డి, రామ్ రెడ్డి, జగన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రిని నిర్మించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**మొదటి పేజీ తరువాయి...**

సమస్యను పరిష్కరించాలని ఏమైనా ఇబ్బంది ఉన్న ఎడల నన్ను సంప్రదించాలని, తగిన నిధులు కేటాయిస్తామని పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. అనంతరం గత రెండేళ్ల క్రితం 100 పడకల ఆసుపత్రి కొరకు శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని పరిశీలించి నిధులు మంజూరైనా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే ఆసుపత్రి నిర్మించడం లో జాప్యం వహిస్తున్నారని, నిరుపేదలకు ఉపయోగపడే విధంగా ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఆనాటి మంత్రి హరీష్ రావు చేతుల మీదగా ఇక్కడ శంకుస్థాపన చేసుకున్నామని, కానీ నేటికీ ఒక్క అంగుళం కూడా పని మొదలుపెట్టలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రమ్య గ్రౌండ్ వద్ద పాఠశాల పనులను పర్యవేక్షించారు. నిరుపేదలకు ఉపయోగపడే పనులు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అలసత్వానికి ఉదాహరణే ఈ పాఠశాల నిర్మాణ జాప్యం అని ఆవేదన వ్యక్తం చేశారు. హౌసింగ్ బోర్డ్ నుంచి ఎటువంటి అభ్యంతరం లేకపోయినా పనులు చేపట్టడానికి ప్రభుత్వం, కలెక్టర్ ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారని దయచేసి ప్రజలకు ఉపయోగపడే పనులు చేయండి అని వేడుకున్నారు. అనంతరం వార్డ్ ఆఫీసు నందు నిర్వహించిన అసోసియేషన్ సభ్యులు, అధికారుల సమీక్ష సమావేశంలో అసోసియేషన్ సభ్యులు అందించిన వినతి పత్రాలను స్వీకరించి ఎక్కడికక్కడ ప్రజలకు ఇబ్బంది లేకుండా సమస్యలు పరిష్కరించాలని, అలాగే ఇప్పటికే కేపీహెచ్బీబి డివిజన్లో అనేక పార్కులు నిర్మించుకున్నామని కొన్ని నిర్వహణ లోపం వల్ల ఓపెన్ జిమ్ము, చిన్నపిల్లలు ఆడుకునే పరికరాలు దెబ్బతిన్నాయని అవి ఎందుకు ప్రత్యక్షంగా వెళ్లి పరిశీలించడం లేదని దయచేసి వాటిని కాపాడండి అని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, డివిజన్ అధక్షులు కృష్ణారెడ్డి, రాజేష్ అన్ని విభాగాల అధికారులు, అసోసియేషన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే

# మహిళా సాధికారత సాధ్యం

**మొదటి పేజీ తరువాయి...**



ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఈ సందర్భంలోఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసమే కృషి చేస్తుందని అన్నారు ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాల ఏర్పాటు చేసిందని, ముఖ్యంగా మహిళల ఆర్థిక అభివృద్ధి సాధించేందుకే ప్రత్యేక పథకాల ద్వారా ప్రభుత్వం ముందుకెళ్తుందని ప్రస్తుతం ఆధునిక సమాజంలో ఫ్యాషన్ డిజన్ రంగంలో విడివిడిగా ఉపాధి హామీ ఉపాధి మార్గాలు అనేకం ఉన్నాయి ఒక కుట్టు మిషన్ కాక అనేక రంగంలో ముందుకు వెళ్లాలని సూచించారు . గృహిణులుగా ఉన్న మహిళలు అక్కడనే పరిమితం కాకుండా ఇలాంటి శిక్షణలు పొంది ఆదాయం రెట్టింపు చేసుకునే అవకాశం ఉందని అన్నారు. డ్వాక్రా మహిళలు ముందుకు వస్తే డాల్ మిల్లు రైస్ మిల్లు పెట్టుకోవడానికి నాలుగు కోట్లు వడ్డీ లేని రుణాలు ఇస్తామని తెలిపారు.బషీరాబాద్ మండల్ వెనుకబడిన ప్రాంతం కాబట్టి నేను ఎలక్షన్ అప్పుడు ప్రతి ఇల్లు తట్టాను నాకేంటిదో తెలుసు కాబట్టి ఏ సంక్షేమ పథకాలు వచ్చిన ముందుగా ఈ మండల కే అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రొసీడింగ్లకే పరిమితమైంది కానీ ఎటువంటి పనులు చేయలేక పోయింది మసి బూసి మారడుకాయచేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. ఇలాంటి శిక్షణ పొందిన మహిళలకు హైదరాబాదులో శిల్పారామంలో మంచి శిక్షణ ఇచ్చి అక్కడే షాపులు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఇస్తామనిసూచించారు.ఈకార్యక్రమంలో వికారాబాద్ జిల్లాఎస్సీ కార్పొరేషన్ ఈడి బాబు మోజస్ మైనారిటీ కార్పొరేషన్ జిల్లా అధికారి రాజేశ్వరి, వేణుగోపాల్ రెడ్డి, ఐఎంసి చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి , సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మార్కెట్ వైస్ చైర్మన్ చందర్ నాయక్, మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి మహిళా సమైక్య అధ్యక్షురాలు జానకి, కుట్టుమిషన్ టైలరింగ్ టీచర్ బాంబిన్,బషీరాబాద్ మండల తాసిల్దార్ షాహిదాబెగం, ఎంపీడీవో విజయ్ కుమార్, వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నర్సింహులు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, మండల్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శాంతి గోపాల్, మండల్ యూత్ ప్రెసిడెంట్ సతీష్, శంకర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, అనిల్ కుమార్ గౌడ్, పవన్ ఠాకూర్,మునీర్, సిద్దు, అనూఫ్, సాయిల్ గౌడ్, శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ సిబ్బంది, షేర్ ఖాన్, జయకర్, ప్రకాష్, ఎస్సై శంకర్ పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## రైతులకు ఉచితంగా కంది విత్తనాల పంపిణీ

### రైతు భరోసా సహాయంతో పాటు విత్తనాలు కూడా

### తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూర్ జూన్ 18 ప్రజాజ్యోతి:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పంటల పెట్టుబడి కోసం రైతు భరోసా పథకం ద్వారా ఎకరానికి రూ 15 వేల రూపాయలు విడుదల చేస్తున్నారు. అదేవిధంగా ఎన్నడు లేని విధంగా రైతులకు ఉచితంగా జాతీయ ఆహార భద్రతా పథకం (ఎన్ ఎఫ్ ఎస్ ఎం ) ద్వారా రైతులకు ఉచితంగా 50 క్వింటాళ్ల కంది విత్తనాల(మినికిట్ల)ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు కంది పంట సాగు చేయడం కోసం కంది విత్తనాల (మినికిట్లు) ఇవ్వడం తో ఎంతోమంది సన్నకారు రైతులకు ఉపయోగపడుతుందన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

మండలంలోని నియోజకవర్గం లోని రైతులకు కంది పంట సాగు చేయాలనుకున్న రైతులకు వీటిని ఉచితంగా అందజేయడం



జరుగుతుందన్నారు. పంట కాలంలో క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తామని వాటి దిగుబడులను కూడ ఎప్పటికప్పుడు పరిశీలిస్తామని మండల వ్యవసాయ శాఖ అధికారి కొమురయ్య గుర్తు చేశారు. ఒక్కో రైతుకు ఒక్కో మినీకిట్ ఒక ఎకరానికి సరిపోతుందన్నారు. కావలసిన రైతులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్సు లతో గురువారం నుండి మీ సంబంధిత ఏఈవో లను సంప్రదించాలన్నారు.

ఈ కార్యక్రమంలో తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, డైరెక్టర్లు, వ్యవసాయ శాఖ ఏడిఏ రుద్ర మూర్తి, మండల వ్యవసాయ అధికారులు కొమురయ్య, ప్రీతం, అనిత, శ్వేతా రాణి. ఏఈవో లు శివ కుమార్, నవీన్, ప్రజా ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భూసమస్యలకు భూభారతితో శాశ్వత పరిష్కారం



**మొదటి పేజీ తరువాయి...**

గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య పరిశీలించారు. రెవెన్యూ సదస్సులో రైతులతో మాట్లాడి వారి సమస్యలను విన్నారు. అనంతరం ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ... భూ భారతి రెవెన్యూ చట్టం భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతుందన్నారు. భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు గ్రామాలలో రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులకు భూపతి చట్టంపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు రాజశేఖర్, ఆర్ఐ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు జైలు బేడీలు తప్పడం లేదు

**కాలుష్యం వెదజల్లే ఫ్యాక్టరీ వద్దంటే రైతులపై రాక్షసత్వం చూపిస్తున్నారు**

**ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తే దేశద్రోహి టెర్రరిస్ట్ గా చూస్తున్నారు**

**రాబోయే ఎన్నికలలో ప్రజావ్యతిరేకత తప్పదు**

**వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్**



**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 18(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులకు బీడీలు, జైలు జీవితం తప్పడం లేదని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. గద్వాల జిల్లాలోని రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామ శివారులో నిర్మించతలపెట్టిన ఇథనాల్ పరిశ్రమ నిర్మాణం ఆయా గ్రామ ప్రజల అనారోగ్యానికి మూలం అని ఆ గ్రామాల ప్రజలు భవిష్యత్ లో అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవలిసి వస్తుందనే భయంతో.. ఫ్యాక్టరీ వద్దు అని నిరసన చేసినందుకు గాను రైతులపై ఘోరంగా లాఠీ చార్జి జరిపి, పదుల సంఖ్యలో అమాయక రైతులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. తాజాగా వారి రిమాండ్ ముగియడంతో ఆలంపూర్ కోర్టులో హాజరు పరిచేందుకు గాను రైతుల చేతులకు సంకెళ్లు వేసి మరి తీసుకెళ్లారు. ఈ ప్రభుత్వంలో ఒక సామాన్య రైతు తన భూమి కోసం, ఆరోగ్యం కోసం, వారి పిల్లల భవిష్యత్ కోసం పోరాటం చేస్తున్నందుకు జైలు, బేడీలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్యం వెదజల్లే ఇథనాల్ ఫ్యాక్టరీ మాకొద్దంటూ ఆందోళనకు దిగిన రైతులపై ప్రభుత్వం అనేక సెక్షన్ల కింద కేసులు పెట్టి జైలుకు తరలించడం అమానుషమని రాబోయే ఎన్నికలలో ప్రజా వ్యతిరేకత తప్పదని అన్నారు. ప్రభుత్వం తీరుని తప్పుపడితే చాలు.. వాళ్ళని అరెస్టు చేస్తున్నారని, రేవంత్ ప్రభుత్వం రైతును ఒక దేశద్రోహిని, టెర్రరిస్టును చూసినట్టు చూస్తోందని విమర్శించారు. లగచర్ల రైతులకు బేడీలు వేసినట్టే.. ఇక్కడి రైతులకు కూడా సంకెళ్లు వేసి రైతన్నల పట్ల రేవంత్ సర్కార్ క్రూరంగా ప్రవర్తిస్తుందన్నారు. గతంలో లగచర్ల రైతు హీర్యా నాయక్ తీవ్ర ఛాతి నొప్పితో బాధపడుతుంటే.. చికిత్స కోసం ఆసుపత్రికి బేడీలతో తీసుకెళ్లారు. ప్రభుత్వం, పోలీసులు రైతుల పట్ల ఇకనైనా తమ తీరును మార్చుకోవాలని అన్నారు. తెలంగాణ రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం చూపిస్తున్న ఉద్దేశపూర్వక రాక్షసత్వం నిర్లక్ష్యం ఇప్పటికైనా మానుకొని వారికి మంచి చేయడంపైన దృష్టి పెడితే బాగుంటుందని ప్రధాన ప్రతిపక్షంగా, వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా హితవు పలకడం జరుగుతుందన్నారు.

# అమ్మ మాట- అంగన్ వాడి బాట

**లిరాంనాథ్ గుడుపల్లిలో విజయవంతంగా సామూహిక అక్షరాభ్యాసం**



**మోమిన్ పేట్ జూన్ 18 (ప్రజా జ్యోతి)** రాంనాథ్ గుడుపల్లి అంగన్ వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ టీచర్ మదన్ మరియు పిల్లల తల్లి దండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అనిత మాట్లాడుతూ అంగన్ వాడి స్కూల్లో రెండున్నర నుండి మూడు సంవత్సరాలు నిండిన బాల బాలికలను ప్రీస్కూల్ నర్సరీలో చేర్చుకోవడం జరుగుతుంది అన్నారు. వారికి ఆట పాట కథల ద్వారా విద్యా బోధన పద్దతుల వలన పిల్లలో శారీరక మానసిక మేధో వికాసం అభివృద్ధి చెందుతుందని ఆమె వివరించారు. ఎల్ కేజీ యూకేజీ పిల్లలకు పుస్తకాలు అందజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం పిల్లలకు మంచి పోషకారాన్ని అందిస్తుందని మూడు సంవత్సరాల పిల్లలను తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆమె తెలిపారు . అంగన్వాడి కేంద్రంలో అందరికీ తానే అమ్మ అయి మంచి పౌష్టికాహారం అందిస్తూ మంచి విద్యాబుద్ధులు నేర్పిస్తూ ప్రైమరీ స్కూల్ కు పంపుతుందని పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడి టీచర్ అనితను అభినందించారు

# ప్రభుత్వ కళాశాలలో చదివిన వారే ఉన్నత విజయాలు సాధించారు

**- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్.శంకర్**



**వికారాబాద్ ప్రతినిధి, జూన్ 18(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ కళాశాలల్లో చదివిన వారే ఉన్నత విజయాలు సాధించారని వికారాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. దౌలతాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన "వికారాబాద్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శంకర్ నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాలల్లో చదివిన విద్యార్థులే ఉన్నత విజయాలను సాధించారని, మీరు కూడా దౌల్తాబాద్ ప్రభుత్వ కళాశాలలో చేరి శ్రద్ధగా చదివి, ఉన్నత విజయాలు సాధించాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం మన మండలంలో జూనియర్ కళాశాల మంజూరు చేసి, అనుభవజ్ఞులైన 12 మంది అధ్యాపకులను నియమించడం జరిగిందన్నారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ కళాశాలలోనే చేర్పించవలసిందిగా సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల దౌలతాబాద్ లో ఎంపీసీ, బైపీసి, సిఇసి, హెచ్ఇసి గ్రూపులకు సంబంధించి ఇంగ్లీష్ తో పాటు తెలుగు మీడియం కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తను ప్రత్యేకంగా చొరవ తీసుకొని కళాశాల అభివృద్ధికి, పిల్లల ఉన్నతమైన భవిష్యత్తు కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, ఎంఈఓ వెంకటస్వామి , దౌల్తాబాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిరెడ్డి, రిటైర్డ్ హెడ్మాస్టర్ ప్రభాకర్ సార్, స్థానిక నాయకులు వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు సాయిల్ సార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్నూరుకాపు మహాసభ కాచిగూడ అధ్యక్షులు పిల్లి శ్రీనివాసరావు




**కూకట్ పల్లి, జూన్ 18 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోగల ఐడియల్ రంగదామును చెరువు రోడ్ లో ఉన్న శ్రీ పాప నాశేశ్వరా దేవాలయంలో జరుగుతున్న శ్రీ రుద్ర చండి హెూమం, పూర్ణాహుతి కార్యక్రమానికి గుడి పెద్దల ఆహ్వానం మేరకు తెలంగాణ మున్నూరు కాపు మహాసభ కాచిగూడ అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ రావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబు రావు, సప్పిడి భాస్కర్, సప్పిడి వెంకటేష్, తూము విజయ్, పందిరి సాయిరాం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# రెవెన్యూ సదస్సుకు విశేష స్పందన

**-జినుగుర్తిలో భారీగా దరఖాస్తులు**

**-రైతుల భూ సమస్యలను పరిష్కరిస్తాం తాండూరు తహశీల్దార్ తారాసింగ్**





**తాండూరు జూన్ 18(ప్రజా జ్యోతి:-**ఎంతోమంది రైతులు భూ సమస్యతో ఇబ్బందులకు గురవుతున్నారనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమలు చేస్తుందని తాండూరు తహశీల్దార్ తారాసింగ్ రైతులకు సూచించారు. బుధవారం రోజు జరిగిన రెవెన్యూ సదస్సులో వివిధ భూ సమస్యలతో రైతులు దరఖాస్తులు సమర్పించడం జరిగిందన్నారు. భూ సమస్యల కోసం దరఖాస్తులను సమర్పించిన రైతుల సమస్యలను దరఖాస్తుల ఆధారంగా పరిశీలన చేసి తప్పనిసరిగా పరిష్కరిస్తామన్నారు. ఇదివరకు ధరణి పోర్టల్ పార్ట్-బిలో ఉన్న భూములకు భూ భారతిలో పరిష్కరించేందుకు అవకాశం ఉందన్నారు. భూభారతి చట్టంపై ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాలన్నారు. కొత్తగా వచ్చిన చట్టంలో మార్పులు రావటం శుభపరిణామన్నారు. ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉత్తమ్ చంద్, ప్రవీణ్ గౌడ్, మోహన్ దాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ హజ్మత్ అలీ, కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ గౌడ్,రెవెన్యూ అధికారులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా నైపుణ్య శిక్షణ కార్యక్రమం




**కొడంగల్ జూన్ 18 ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ లో నేడు జరిగిన ఉద్యోగ ఆధారిత నైపుణ్య శిక్షణ కార్యక్రమం విజయవంతమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. బి శ్రీనివాస్ రెడ్డి తెలియజేసారు. ఈ కార్యక్రమానికి బాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ మరియు ఇన్యూరెన్స్ కంపెనీలు అదేవిధంగా వివిధ లాజిస్టిక్స్ కంపెనీలు హాజరైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్య క్రమానికి ఎస్.బి.ఐ. లైఫ్ ఇన్సూరెన్స్, ఇ.డి.బి, ఇండస్ మరియు లాజిస్టిక్స్ రంగానికి చెందిన ఆమ్దాని వంటి కంపెనీలు హాజరైనాయి. ఈ కార్యక్రమాన్ని యంగ్ ఇండియా స్కిల్స్ విశ్వవిద్యాలయం మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 142 మంది ఉద్యోగార్థులు హాజరైనారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యంగ్ ఇండియా స్కిల్స్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ వి.ఎల్. వి.ఎస్. ఎస్ సుబ్బారావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జె. సుధాకర్, బి.ఎఫ్. ఎస్. ఐ. సి.ఓ.ఓ సౌమ్యా రంజన్, బి.ఎఫ్ ఎస్ ఐ ట్రైనర్ శ్రీనాథ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, ఐ క్యూ.ఎ.సి కో ఆర్డినేటర్ టి. రాంబాబు. ప్లేస్ మెంట్ ఆఫీసర్ ఆర్. శ్రీనివాస్, కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, ఉద్యోగార్థు లు హాజరైనారు.

## గంజాయితో పట్టుబడిన డాక్టర్



**వికారాబాద్ ప్రతినిధి,జూన్18 (ప్రజా జ్యోతి):** నిన్న వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రముఖ డాక్టర్ గంజాయితో పట్టుబడటం జరిగిందని వికారాబాద్ సీఐ భీమ్ కుమార్ తెలిపారు.మంగళవారం సాయంత్రం పోలీసులు నిత్యం మాదిరిగానే తనిఖీ చేస్తుండగా వికారాబాద్ పట్టణంలోని అతీర హాస్పిటల్ డాక్టర్ ప్రదీప్ కుమార్ గౌడ్ కారులోని డిక్కీ లో గంజాయి ఉన్నట్లు పోలీసులు గుర్తించినట్లు తెలిపారు.నల్ల కవర్ లో రెండు గంజాయి ప్యాకెట్లు ఉన్నాయని, గంజాయి 65 గ్రాములు ఉందన్నారు. కేసు నమోదు చేయడం జరిగిందని,కేసు ఇన్వెస్టిగేషన్ తర్వాత కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియజేస్తామని సిఐ భీమ్ కుమార్ విలేకరులతో తెలియజేశారు.

# మున్సిపాలిటీల పరిశుభ్రతలో మహిళ కార్మికులది కీలక పాత్ర

**నార్సింగి పట్టణ ప్రణాళిక అధికారి మణికర్ణిక**

**తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం నార్సింగి మున్సిపల్ మహిళా సిబ్బందికి ముగ్గుల పోటీలు**

**రాజేంద్రనగర్, జూన్ 18 (ప్రజా జ్యోతి)** మున్సిపాలిటీల పరిశుభ్రత లో మహిళ కార్మికులది కీలక పాత్ర అని నార్సింగి పట్టణ ప్రణాళిక అధికారి మణికర్ణిక అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళిక లో భాగంగా బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మహిళా సిబ్బందికి ముగ్గుల



పోటీలు నిర్వహించిన నార్సింగి మున్సిపాలిటీ పట్టణ ప్రణాళిక అధికారి మణికర్ణిక.

ఈ ముగ్గుల పోటీలలో 14 మంది మున్సిపల్ మహిళా సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపాలిటీలో ప్రతిరోజు ఒక కార్యక్రమం చేపడుతూ అభివృద్ధి కార్యక్రమం పై ప్రతి ఒక్కరికి వివరిస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. మున్సిపాలిటీలు అభివృద్ధి చెందాలంటే ఉద్యోగులు కూడా సమిష్టిగా కష్టపడి పని చేసినప్పుడే సాధ్యమవుతుందన్నారు. పారిశుద్ధ్యంలో ప్రతి



ఇంట్లోనూ తడి చెత్త చెత్త వేరుచేసి ఇవ్వడం వలన ఇల్లు పారిశుద్ధంగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా రోడ్లు శుభ్రం చేయడం, రోడ్డు పక్కన చెత్తను తొలగించడంలో మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికులదే కీలకపాత్రని వారు కష్టపడి పనిచేయడం వల్లే మున్సిపాలిటీ పారిశుద్ధ్యంలో పరిశుభ్రంగా ఉంటుందన్నారు. ఈ ముగ్గుల పోటీల్లో గెలుపొందిన ఫస్ట్ సెకండ్, థర్డ్ విజేతలుగా ఎంపిక చేసిన విజేతలకు సెప్టెంబర్ 10వ తేదీన జరిగే ముగింపు కార్యక్రమంలో సత్కార కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది స్వరూప, కవిత, జోష్ణ, సుష్మ, శిరీష, అనూష, రాణి, రాజశ్రీ, మీనాక్షమ్మ, మంజుల, రమాదేవి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## కొత్లాపూర్ శ్రీ రేణుక ఎల్లమ్మ హుండీ లెక్కించిన అధికారులు

**రూ 4 లక్షల 47 వేల 53 రూపాయల ఆదాయం**

**అధికారికంగా ప్రకటించిన ఆలయ కమిటీ చైర్మన్ నవీన్ రెడ్డి**

**దేవాదాయ శాఖ పరిశీలకులు శాంతు కుమార్**

**తాండూర్ జూన్ 18 ప్రజా జ్యోతి :-** తాండూర్ మండలం కొత్లాపూర్ గ్రామ శివారులోని శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు ముగియడంతో అధికారికంగా హుండీ లెక్కింపు కోసం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ చెంద్రశేఖర్ ఆదేశాల మేరకు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం హుండీ లెక్కింపుకు పరిశీలకులుగా భూచన పల్లి శివాలయం ఈఓ శాంతు కుమార్ హాజరు కాగా, దేవదర్శక అధికారి (ఈవో) శేఖర్ గౌడ్, దేవాదాయశాఖ కమిటీ సమక్షంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు హుండీలో సమర్పించిన కానుకల ద్వారా వచ్చిన ఆదాయము రూ, 4 లక్షల 47 వేల 53 రూపాయల ఆదాయం వచ్చినట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 11న ప్రారంభమైన శ్రీ రేణుక ఎల్లమ్మ మాత జాతర ఉత్సవాలు జూన్ 12న ముగిశాయని చెప్పారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ డైరెక్టర్ లతోపాటు వాలంటీర్లు, కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి నేతృత్వంలోని పోలీసుల సహకారంతో ప్రశాంతంగా జాతర ఉత్సవాలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవదాయశాఖ కమిటీ చైర్మన్ నవీన్ రెడ్డి, డైరెక్టర్లుబి రాజు, లాలయ్య , సి లక్ష్మమ్మ,లాల్య నాయక్, శాంతప్ప, ఈశ్వరమ్మ,అఖిలభారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వ ) జిల్లా అధ్యక్షురాలు కేపి రేణుక , గ్రామస్తులు ఉన్నారు.





## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**150 మైనార్టీ మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ**

**సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలకే సంక్షేమ పథకాలు**

**తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు రమేష్ మహారాజ్**

**తాండూర్ జూన్ 18 ప్రజా జ్యోతి :-** మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వం లక్ష్యమని కుట్టు శిక్షణ( టైలరింగ్) పూర్తిచేసిన మహిళలకు తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు రమేష్ మహరాజ్ సూచించారు. బుధవారం రోజు తాండూరు మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మైనార్టీ కార్పొరేషన్ అధికారుల సమక్షంలో కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం లో భాగంగా వారు మాట్లాడుతూ ప్రతి మహిళ స్వయం ఉపాధి పొందాలి అన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇంటి వద్దనే ఉంటూ స్వయం ఉపాధి పొందడం కోసమే శిక్షణ పూర్తి చేయించడంతోపాటు జీవనోపాధి కోసం కుట్టు మిషన్లను కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కార్పొరేషన్ అధికారులు, తాండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ధారసింగ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్, తాండూరు మండల పార్టీ అధ్యక్షుడు జెన్నె నాగప్ప, పట్టణ అధ్యక్షుడు అభిబ్ లాల, ఎంపీడీవో విశ్వప్రసాద్, పలువురు పంచాయతీ కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు, మైనార్టీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్

# సర్టిఫికెట్స్ అందుకున్న ప్రమీలజి

బషీరాబాద్ జూన్ 18 ప్రజాజ్యోతి బషీరాబాద్ మండల కేంద్రంలో బుధవారం రోజు ఎస్సీ కార్పొరేషన్ ఎస్ ఆర్ డి ఎస్ ఆధ్వర్యంలో మూడు నెలలు ఉచిత శిక్షణ పూర్తి చేసుకొని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ఉచిత కుట్టుమిషన్ సర్టిఫికెట్ ను అందుకోవడంతో సంతోషంగా ఉందని ప్రమీల బాలకృష్ణ అన్నారు. ఈ సందర్భంలో ప్రమీల మాట్లాడుతూ కుట్టు మిషన్ మూడు నెలలు నేర్చుకోవడానికి అవకాశం ఇచ్చిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి ముందుగా ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. మేము ఒక ఇంటికి పరిమితం కాకుండా ఉచితంగా మూడు నెలల లోపలనే బ్లౌజులు కుట్టడానికి నేర్చుకున్నాము ఒక బ్లౌజ్ రెండు గంటల లోపల కుడితే 300 సంపాదించే స్థాయికి వచ్చామని అన్నారు. ట్రైనింగ్ నేర్చుకోవడానికి బషీరాబాద్ మండల కేంద్రానికి రావాలి మాకు బస్సు ఫ్రీ అయినందువలన రవణ ఖర్చు కూడా తగ్గిందని సంతోష వ్యక్తం చేశారు. మేము టైలరింగ్ ప్రైవేట్ గా నేర్చుకుంటే పదివేలు అవుతుందని ఇప్పుడు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఉచితంగా ట్రైనింగ్ నేర్చుకున్నాము మాకు నేర్పినటువంటి టైలరింగ్ టీచర్స్ చాలా శ్రద్ధతోని నేర్పడం జరిగింది ఎంబ్రాయిడింగ్, ఫ్యాషన్ డిజైన్



నేర్పడం జరిగిందని అన్నారు. ఇంతకుముందు ట్రైనింగ్ ఇచ్చారు కానీ సర్టిఫికెట్స్ ఇవ్వలే ఇప్పుడు ఇవన్నీ అందుకున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉందని చెప్పలేని సంతోషంగా ఉందని అన్నారు. 70 మందికి ఉచిత కుట్టు మిషన్ సర్టిఫికెట్స్ ఎస్సీ కార్పొరేషన్ ఎస్ ఆర్ డి ఎస్ సంస్థ ట్రైనింగ్ నేర్పించిన టీచర్స్ కు, ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన మండల ప్రజా ప్రతినిధులకు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**- నాకు చాలా సంతోషంగా ఉంది.**

ఉచిత కుట్టు మిషన్ సర్టిఫికెట్స్ అందుకున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఉచిత టైలరింగ్ ఏర్పాటుచేసిన



అధికారులకు ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ప్రమీల బాలకృష్ణ, గ్రామం,మల్కన్ గిరి,మండల బషీరాబాద్, వికారాబాద్ జిల్లా.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



కుత్బుల్లాపూర్ జూన్ 18(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మంజూరు చేయించిన రూ. 2,99,500/- సిఎం రిలీఫ్ ఫండ్ సంబంధిత 8 చెక్కులను లబ్దిదారులు అందజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ విష్ణు వర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు మదాస్ నవీన్, రంజిత్ రెడ్డి, బాలకృష్ణ, అశోక్, ప్రవీణ్ నాయక్, కుంట్ల నందు మరియు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సమస్యలు రాకుండా జిహెచ్ఎంసి అధికారులు చర్యలు చేపట్టాలి

### మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

### జిహెచ్ఎంసి, హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులతో కలిసి హౌసింగ్ బోర్డ్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

రాజేంద్రనగర్, జూన్ 18 (ప్రజా జ్యోతి) ప్రజలకు సమస్యలు రాకుండా జిహెచ్ఎంసి అధికారులు చర్యలు చేపట్టాలి మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ లో స్థానికుల విజ్ఞప్తి మేరకు మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి కాలనీ లో జిహెచ్ఎంసి, హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు, పార్టీ నాయకులు కలిసి పర్యటించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వర్ష కాలాన్ని దృష్టి ఉంచుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందుకు తలెత్తకుండా చూడాలని అన్నారు. కాలనీలో భూగర్భ డ్రైనేజ్ లైన్ పూర్తి






ఎత్తున లైన్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అదే విధంగా మట్టి రోడ్డు ఉండడంతో వరద నీరు చేరుకొని చాలా ఇబ్బందులు గురవుతున్నారని వెంటనే నూతన శివరాజ్ పై ఎస్టిమేషన్ వేసి సాంక్షన్ కి పంపాలని ఆదేశించారు. అదేవిధంగా నూతన సిసి రోడ్ పనులు ప్రణాళిక కూడా రూపొందించాలి అన్నారు. జిహెచ్ఎంసి, అదేవిధంగా నూతన పైప్ లైన్ మ్యాచ్ అయ్యే విధంగా దానికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిహెచ్ఎంసి, హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఇంకేమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని బస్తీ వాసులకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాటర్ బోర్డు సూపర్వైజర్ ప్రసాద్ జిహెచ్ఎంసి ఏఈ నరసింహమూర్తి, వర్క్ ఇన్స్పెక్టర్ భాను, మాజీ డివిజన్ ప్రెసిడెంట్ అడికి జనార్దన్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మన్మోహన్ రెడ్డి,శర్మ నర్సిరెడ్డి, గయాదర్, అభిషేక్, తలారి చిన్న, కొండల్, శంకర్, మధుసూదన్ రెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శుభాకాంక్షల వెల్లువ



కుత్బుల్లాపూర్ జూన్ 18(ప్రజా జ్యోతి) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నిన్న జరిగిన పుట్టినరోజు వేడుకల సందర్భంగా తన నివాసం వద్దకు నియోజకవర్గం ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు..అనంతరం జన హృదయనేత కూన శ్రీశైలం గౌడ్ శాలువాలు, పుష్పగుచ్ఛలతో శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు..

## నూతన వస్త్రాలంకరణ వేడుకలకు హాజరైన మాజీ డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్



కుత్బుల్లాపూర్ జూన్ 18(ప్రజా జ్యోతి) నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ,ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ సుజాత బాచుపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీ కొత్తపల్లి శివ, శ్రీమతి అనూష దంపతులు కుమార్తె హన్షిత సాయి నూతన వస్త్రాలంకరణ వేడుకలకు హాజరయ్యి చిన్నారిని ఆశీర్వదించారు . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు , ఆవుల జగన్ యాదవ్,శ్రీనివాస్, నాయకులు ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిఐ కమిషనర్ను కలిసిన సీనియర్ జర్నలిస్టు మల్లారెడ్డి



చేవెళ్ల జూన్ 18(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ గా నియమితులైన పివీ శ్రీనివాస్ ను సీనియర్ జర్నలిస్ట్ యాస మల్లారెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కమిషనర్ ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పీవీ శ్రీనివాస్ గతంలో జర్నలిస్టుగా దశాబ్దాలుగా పనిచేశారని గుర్తు చేశారు. శ్రమకు కష్టానికి ప్రతిఫలం దక్కిందని జర్నలిస్టుగా పీవీ శ్రీనివాస్ చేసిన సేవలను కొనియాడారు. విలువలతో కూడిన జర్నలిస్టుగా నేటితరం జర్నలిస్టులకు శ్రీనివాస్ మార్గదర్శకంగా నిలుస్తారని తెలిపారు.

## యుఎవి టెక్నాలజీలను ఆవిష్కరించిన రఘువంశీ ఏరోస్పేస్ గ్రూప్



హైదరాబాద్, జూన్ 18 (ప్రజా జ్యోతి) : భారతీయ విమానయాన రంగంలో ఒక కొత్త మైలురాయిని అధిగమించేలా హైదరాబాద్‌కు చెందిన విడిభాగాల తయారీలో అగ్రగామిగా ఉన్న రఘువంశీ ఏరోస్పేస్ గ్రూప్ తన డిఫెన్స్, ప్రొపల్షన్ టెక్నాలజీలను 55వ అంతర్జాతీయ ప్యారిస్ ఎయిర్ షోలో ఆవిష్కరించిందని ఆ సంస్థ ఎండీ వంశీ వికాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వదేశీ మైక్రోటర్బో ఇంజన్ల నుంచి అత్యధిక పనితీరు కనబరిచే కమికేజ్ డ్రోన్ల వరకు కంపెనీ అంతర్జాతీయ విస్తరణ వ్యూహం, రక్షణ రంగంలో భారతదేశ స్వయంసమృద్ధి సామర్థ్యాలకు నిదర్శనంగా ఉన్నాయన్నారు.

## రవి కుమార్ యాదవ్ చొరవతో మదీనాగూడ ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ

### బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్



శేరిలింగంపల్లి, జూన్ 18 (ప్రజాజ్యోతి):ఇటీవల కురిసిన భారీ వర్షం కారణంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మదీనాగూడ ప్రభుత్వ పాఠశాలలో వరద నీరు చేరడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ స్థానిక నాయకులతో కలసి పాఠశాలను సందర్శించారు.విద్యార్థులు సహా ఉపాధ్యాయుల గోడును గమనించిన మహేష్ యాదవ్ వెంటనే విషయాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్ సహా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వరరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనితో పూర్వాపరాలు తెలుసుకున్న వారు సానుకూలంగా స్పందించి వారి లెటర్ హెడ్ ద్వారా రంగారెడ్డి జిల్లా డిఈఓ కి సమస్యలను వివరించి పాత పాఠశాలను తొలగించి ఒక్క సాఫ్ట్ వెర్ కంపెనీ వర్తుస కార్పొరేషన్ ద్వారా నూతన భావన, తరగతి గదులను పునర్నిర్మాణం చేసి ఆలాగే అప్ గ్రేడింగ్ 10వ తరగతి వరకు పెంచడంతో పేద మధ్య తరగతి ప్రజలకు లబ్ది జరుగుతుందని డిఈఓ కి లెటర్ ద్వారా వివరించడంతో వారు వెంటనే స్పందించి పాఠశాల పునర్నిర్మాణం కోసం విద్యాశాఖ అధికారి పూర్ణచంద్రరావు చేతుల మీదగా ఎన్ఓసి పర్మిషన్ లెటర్ ను బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రమణయ్య,సురేష్ కురుమ, సత్య నారాయణ,కుమార్,శివ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రభుత్వా సూచనలు తప్పనిసరి

### మహిళా సంఘాల ద్వారా రుణ సదుపాయం

### వాయిదాల పద్ధతిన చెల్లించాలి

### తాండూర్ సబ్ డివిజన్ హౌసింగ్ డిప్యూటీ ఈఈ ఎండీ.ఖలీముద్దీన్



తాండూర్ జూన్ 18 ప్రజా జ్యోతి :- ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు తప్పనిసరిగా ప్రభుత్వ సూచనలను పాటించాలని తాండూరు సబ్ డివిజన్ హౌసింగ్ డిప్యూటీ ఈఈ ఎండీ.ఖలీముద్దీన్ లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. బుధవారం రోజు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా పేద కుటుంబాలకు చెందిన మహిళలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినా వారు తప్పనిసరిగా ఇల్లు నిర్మాణంలో ప్రభుత్వ సూచనలను పాటించాలని చెప్పారు. ఇల్లు నిర్మాణం 400 నుంచి 600 చదరపు అడుగుల మధ్య ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా పేర్కొందని చెప్పారు. తొలిదశలో కొన్ని ఇళ్ల నిర్మాణాలు 600 చదరపు అడుగుల కంటే ఎక్కువ ఉండడంతో అధికారులు స్థల పరిశీలన చేసి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. లబ్ధిదారులు ఇల్లు నిర్మాణం లోని దశ ఆధారంగా ఫొటోలు ఆన్లైన్లో పొందుపరచడం ద్వారానే బిల్లుల మంజూరు చేయడం జరుగు తుందన్నారు.గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం దశల ఆధారంగా ఫొటోలు తీసి అప్లోడ్ చేస్తున్నారని చెప్పారు. మొదటి దశలో బేస్మెంట్ పూర్తయ్యితే రూ.1లక్ష రూపాయలు,స్లాబ్ వరకు గోడలు పూర్తి చేస్తే మరో రూ.1లక్ష రూపా యలు,స్లాబ్ వేసిన తర్వాత రూ.2లక్షలు,చివరి దశ పూర్తి అయిన తర్వాత రూ.1లక్ష రూపాయల చొప్పునలబ్ధిదారుల ఖాతాలో ప్రభుత్వం నేరుగా జమ చేస్తుందన్నారు. లబ్ధిదారులు 600 చదరపు అడుగులలోపే ఇల్లు నిర్మించుకుం టామని అంగీకార పత్రం రాయడంతో వారికి మళ్లీ బిల్లులను విడుదల చేయడం జరుగుతుం దన్నారు. అలాగే ఇసుక తరలింపు అనుమతులు కూడా మంజూర య్యాయని చెప్పారు.ఆర్థికంగా డబ్బులు సమాకుర్చు కోలేని కుటుంబాలకు మహిళా సంఘాల ద్వారా రూ 1లక్ష వరకు రుణాలు అందించే విదంగా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు.ఇల్లు మంజూరైనప్పటికీ కొన్ని కుటుంబాలు నిర్మాణం ప్రారంభించలేని పరిస్థితిలో ఉండటంతో అట్టి నిర్ణయం తీసుకుందన్నారు. అటువంటి వారికి మహిళా సంఘాల ద్వారా రూ. లక్ష వరకు రుణం మంజూరు చేస్తున్నమన్నారు. ఇట్టి రుణాన్ని వాయిదాల రూపంలో తిరిగి చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

సామాజిక స్థిరత్వానికి బలమైన అడుగు ఇందిరమ్మ ఇళ్ల పథకం గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక స్థిరత్వాన్ని అందించడమే కాకుండా, మానవ గౌరవాన్ని నిలబెట్టే కార్యక్రమంగా అభివృద్ధి చెందుతోందన్నారు.

పేదలకు సొంత ఇంటిని కల్పించడం ద్వారా సామాజిక అసమానతలను

తగ్గించడంలో ఈ పథకం ముఖ్యపాత్ర పోషిస్తోందన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ తోనే భారత్ అభివృద్ధి

### చేవెళ్ల పార్లమెంట్ బిజెపి కన్వీనర్ మల్లారెడ్డి

### వికసిత్ భారత్ అమృత కాలం 11 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా అత్తాపూర్ లో మొక్కలు నాటిన చేవెళ్ల పార్లమెంట్ బిజెపి కన్వీనర్ మల్లారెడ్డి





రాజేంద్రనగర్, జూన్ 18 (ప్రజా జ్యోతి) ప్రధాని నరేంద్ర మోడీ తోనే భారత్ అభివృద్ధి చెందుతుందని చేవెళ్ల పార్లమెంట్ బిజెపి కన్వీనర్ మల్లారెడ్డి అన్నారు.వికసిత్ భారత్ అమృత కాలం 11 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా అత్తాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన చేవెళ్ల పార్లమెంట్ బిజెపి కన్వీనర్ మల్లారెడ్డి.

ఈ సందర్భంగా మాట్లాడుతూ 11 సంవత్సరాల భారత దేశం అన్ని రంగాల్లో ముందుకెళిందన్నారు. ప్రపంచం లోనే 5 వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మన దేశం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం లో ఎదిగిందన్నారు. 11 సంవత్సరాల లో దేశం అన్ని రంగాలలో దూసుకుపోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు.అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తూ ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ప్రజల పక్షాన ఉండి ప్రజలకు న్యాయం జరిగే విధంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కొమురయ్య, అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీశంకర్, నాయకులు విజయ్ కుమార్, కిరణ్ చారి, జయానంద రెడ్డి, జగన్, రాజు, వెంకటరెడ్డి, శశికాంత్ వర్మ, విజయ, స్వామి, నరేష్, గురుప్రీత్, యాదగిరిరెడ్డి, ప్రవీణ్, రాంబాబు, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య

## మండల విద్యాధికారి పురం దాస్

## బడిబాట పోగ్రాంలో మొక్కలు నాటిన ఎంఈఓ మాజీ సర్పంచ్ వెంకటేశం గుప్తా



**చేవెళ్ల జూన్ 18(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని చేవెళ్ల మండల విద్యాధికారి పురం దాస్ తెలిపారు. బుధవారం బడిబాటలో భాగంగా మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ (ఎంపీ యుపిఎస్) దామరగిద్దలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పురందాస్ గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేశం గుప్తా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మొక్కలు నాటారు. అనంతరం మొక్కల పెంపక ప్రాధన్యాత గురించి విద్యార్థులకు వివరించారు.తదుపరి ఎకోసాన్స్ ఫౌండేషన్ కన్వేజ్జీనియస్ వారి సహకారంతో ఏర్పాటవుతున్న తరగతి గదుల డిజిటలీకరణ పనులు పాఠశాలలో సౌచాలయం ఆధునీకరణ పనులను పరిశీలిచారు. గ్రామంలో ఆర్గానో సంస్థ నిర్మిస్తున్న విల్లాస్ కు వెళ్ళి బిల్డింగ్ నిర్మాణ పనులు చేస్తున్న వారి పిల్లలను (అవుట్ ఆఫ్ స్కూల్ చిల్డ్రన్)



బడిలో చేర్పించుటకు వారి తల్లిదండ్రులతో, ఆర్గానో సంస్థ సైట్ ఇంజనీర్ తో మాట్లాడి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఉపాధ్యాయులపై నమ్మకంతో ప్రైవేటు స్కూలు నుండి తమ పిల్లల్ని తీసి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తున్న తల్లిదండ్రులను ప్రశంసించారు. ఇప్పటివరకు 11 గురు విద్యార్థులు ప్రైవేటు స్కూల్ నుండి గ్రామ ప్రభుత్వ బడిలో చేరిన అంశాన్ని ప్రస్తావిస్తూ పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు.తన సమక్షంలో గ్రామస్తుడు శంకర్ తమ ముగ్గురు పిల్లలను ప్రైవేటు నుండి తీసి ప్రభుత్వ బడిలో చేర్పించినందుకు అతన్ని అభినందించారు. ఎంఈఓ మాట్లాడుతూ... ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ప్రభుత్వ బడులో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన భోజనం అందిస్తున్నామన్నారు. విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్, నోట్ బుక్స్ పుస్తకాలు ఇస్తున్నామన్నారు. అనంతరం వెంకటేశం గుప్తా మాట్లాడుతూ... పాఠశాల వసతులు నిర్వహణపై సంతృప్తి వ్యక్తపరుస్తూ పాఠశాల ఆవరణలో షెడ్ వేస్తే బాగుంటుందని దీనికై తనవంతు కృషి చేస్తానని అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. పాఠశాల ఉపాధ్యాయుల పనితీరును మెచ్చుకొని తనదైన



శైలిలో అభినందించారు. బడిబాట కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రధానోపాధ్యాయురాలు ఎల్ సంగీత, ఉపాధ్యాయులు కే బాలాజీ, ఆంజనేయులు, కిరణ్ కుమార్, వసంత, సుమజా, గ్రామస్తులు తదితరలు పాల్గొన్నారు.

# రాయిని శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు



**చేవెళ్ల జూన్ 18(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కందవాడ గ్రామానికి చెందిన రాయిని శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా గౌండ్ల కృష్ణ గౌడ్, శేరీ రంగారెడ్డి, రాయిని మల్లేష్ వంశి శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీనివాస్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.

# మేకలను గొర్రెలను దొంగతనం ముఠాను పట్టుకున్న చెంగగోముల్ పొలుసులు

**పరిగి, జూన్ 18 (ప్రజాజ్యోతి) :**

మేకలను గొర్రెలను దొంగతనం చేసి హైదరాబాద్ లోని జియాగూడలో మార్కెట్లో అమ్ముతున్న దొంగల ముఠా ను చెంగగోముల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చెంగగోముల్ ఎస్ ఐ మధుసూదన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని రోజుల నుండి హైదరాబాద్ కి చెందిన బిషూకర్మ, ఏకేందర్ సింగ్, మహమ్మద్ వాజిద్, షేక్ సోహెల్ ముగ్గురు కారు కిరాయికి తీసుకొని హైదరాబాద్ చుట్టుపక్కల సంగారెడ్డి, షాద్నగర్, ఆదిభట్ల చెంగగోముల్ ఏరియాలలో వచ్చి కిరాయి తీసికొన్న కారులో మేకలను గొర్రెలను దొంగలించి వాటిని హైదరాబాద్ లోని జియాగూడలో మార్కెట్లో అమ్మి సులువుగా డబ్బులు సంపాదించే వారని తెలిపారు. ఈ దొంగల ముఠా తిరిగి బుధవారం ఉదయం 5 గంటల సమయంలో దొంగతనం చేయడానికి వస్తుండగా మన్నెగూడ చౌరస్తాలో చెన్ గోముల్ ఎస్ ఐ మధుసూదన్ రెడ్డి తన సిబ్బంది




హెడ్ కానిస్టేబుల్ పెంటయ్యా , జమీల్ , వినయ్, రఫీక్, అనిల్ తో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానం వచ్చి

ఒక వాహనాన్ని ఆపి అందులో వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేసి వారిని ఇంటరాగేషన్ చేయగా చేనుగోముల్ షాద్నగర్ సంగారెడ్డి ఆదిభట్ల ఏరియాలో దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని, దొంగతనంతొ వచ్చిన డబ్బులు స్వాధీనం చేసుకొని వారిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. వారి నుండి దొంగతనం చేసిన నాలుగు మేకలు తోపాటు 42 వేల రూపాయలు, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు.

# మహిళ ప్రాణం కాపాడిన మియాపూర్ పోలీసులు

**శేరిలింగంపల్లి, జూన్ 18 (ప్రజాజ్యోతి):** ఇంటి నుంచి బయటికి వచ్చి అనారోగ్య సమస్యలు మానసిక ఆందోళనతో ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించిన ఓ మహిళ విషయంలో మియాపూర్ పోలీసులు సకాలంలో స్పందించడం తో ప్రాణాపాయం తప్పింది.సికింద్రాబాద్ కు చెందిన మహిళకు ముగ్గురు పిల్లలు.ఆమె జూబ్లీహిల్స్ లోని ఓ ఇంట్లో కేర్ టేకర్ గా పని చేస్తుంది. అయితే గుంత కొంతకాలంగా తీవ్రమైన తలనొప్పి తో పాటు ఇతర అనారోగ్య సమస్యలతో మానసికంగా కృంగిపోయింది.ఈ నేపథ్యంలోనే బుధవారం మియాపూర్ ప్రాంతంలోని చర్చికి ప్రార్థన నిమిత్తం వచ్చింది. ప్రార్థనల అనంతరం ఆమె హాఫీజ్ పేట రైల్వే స్టేషన్ ప్రాంతానికి వెళ్లి తన కుటుంబ సభ్యులకు ఫోన్ చేసింది.ఒకసారి తన పిల్లలను చూపించాలని తాను ఆత్మహత్య చేసుకుంటానని వారికి చెప్పడంతో కంగారుపడిన కుటుంబ సభ్యులు 100కు ఫోన్ చేశారు.అయితే కంట్రోల్ రూమ్ నుంచి సమాచారం అందుకున్న సిఐ క్రాంతి కుమార్ మియాపూర్ పెట్రోల్ వన్ మొబైల్ లో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ రుషేశ్వర్రావు,ఎస్పిఓ రాజేశ్వర్రెడ్డి లను తక్షణం అప్రమత్తం చేయడంతో ఆమె కాల్ సిగ్నల్స్ ఆధారంగా హాఫీజ్ పేట రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే ట్రాక్ వద్ద ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.అనంతరం వాటి వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో పోలీస్ చేసిన చేరిన కుటుంబ సభ్యులు పోలీసులు తక్షణం స్పందించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.తమ బిడ్డను కాపాడిన పోలీసులకు ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలియజేశారు.అయితే సదరు మహిళకు సిఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి పిల్లల భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని ఇటువంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని సూచించారు.దీంతో ఆమె తన నిర్ణయాన్ని మార్చుకొని తల్లిదండ్రులతో ఇంటికి వెళ్లిపోయింది.తక్షణం స్పందించి మహిళ ప్రాణాలు కాపాడిన పోలీస్ స్టాఫ్ ను సిఐ క్రాంతి కుమార్ అభినందించారు.

## మానసిక ప్రశాంతత పెంచేందుకు యోగా దోహదపడుతుంది

**- మాధవరం కాంతారావు**



కూకట్ పల్లి, జూన్ 18 (ప్రజా జ్యోతి) : ప్రస్తుత సమాజంలో యాంత్రికమైన జీవనశైలితో ప్రతిఒక్కరూ ఒత్తిళ్ళకు గురవుతున్నారని, మానసిక ప్రశాంతత, శారీరక పటుత్వం పెంచేందుకు యోగా దోహదపడుతుందని కూకట్ పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాధవరం కాంతారావు అన్నారు. యోగా కొన్ని వేల సంవత్సరాల క్రితం భారతదేశంలో పుట్టింది. ఋగ్వేదాలు, పౌరాణిక పుస్తకాలలో కూడా యోగా గురించి ప్రస్తావించబడింది. యోగాకు ముందు గురువే శివుడని చెబుతారు. మనస్సు, శరీరం మధ్య సామరస్యాన్ని తీసుకురావడానికి యోగా పనిచేస్తుంది. భారతీయ యోగాను చూసి ముక్కున వేలేసుకునే విదేశీయులు నేడు యోగా వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుని ఆచరిస్తున్నారు. 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట గురించి ప్రతిపాదన చేశారు. ఈ తీర్మానానికి 193 ఐరాస ప్రతినిధులలో175 మంది మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. ఇక 2025 లో, అంతర్జాతీయ యోగా దినోత్సవం యొక్క థీమ్ " యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ ఉంటుందని, యోగా ద్వారా మన భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను, భారతీయుల జీవిన విధానాన్ని ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకొచ్చింది. మన భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఆయన స్ఫూర్తితో ప్రతి సంవత్సరం కూకట్ పల్లి స్వఛభారత్ అభియాన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యోగా వేడుకలు నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరం జూన్ 21, ఉదయం 6 గంటలకు, కూకట్ పల్లి ఎన్.కే.ఎన్.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించే అంతర్జాతీయ యోగా వేడుకలకు ఆరోగ్యాభిలాషులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కాంతారావు విజ్ఞప్తి చేశారు.

## గడ్డం వివేక్ రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలి

**రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉనుకొండ శ్రీధర్ పటేల్**



కూకట్ పల్లి, జూన్ 18 (ప్రజా జ్యోతి) : డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, కూకట్ పల్లి డివిజన్ ఏరియా కమిటీ మెంబర్ శ్రీధర్ పటేల్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర మైన్స్, కార్మిక శాఖ మంత్రి గా బాధ్యతలు స్వీకరించిన గడ్డం వివేక్ వెంకట స్వామి కి ఆయన కార్యాలయంలో ఉనుకొండ శ్రీధర్ పటేల్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు తీసుకున్న వెంకటస్వామి కి శుభాకాంక్షలు తెలియజేస్తూ నా దృష్టికి వచ్చిన కార్మికుల సమస్యల పట్ల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, మంత్రి దృష్టికి తీసుకెళ్లి వారి యొక్క సమస్యలను పరిష్కరించే బాధ్యతను తీసుకుంటానని అన్నారు.

# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు

**కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు**

**సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్న ఎన్ ఎస్ యు ఐ**






కూకట్ పల్లి, జూన్ 18 (ప్రజా జ్యోతి) :తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో నీళ్ళు, నిధులు, నియామకాలు అనే ఆకాంక్షతో ఏ విధంగా అయితే పోరాడి తెలంగాణ తెచ్చుకున్నామో, అదే తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు అడుగులు వేసేలా నేడు ప్రజా ప్రభుత్వం కొనసాగుతుంది. అందుకు ఉదాహరణనే నేడు విద్యా వ్యవస్థను బాగు చేసేందుకు కంకణం కట్టుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నెలకొల్పి బడుగు, బలహీన వర్గాల పిల్లలకు కార్పొరేట్ విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నందుకు ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల తరపున సీఎం రేవంత్ రెడ్డి, టీ పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలుపుతూ టపాకులు పేలుస్తూ, స్వీట్లు పంపిణీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్న ఎన్ ఎస్ యు ఐ విభాగానికి చెందిన జాతీయ కోఆర్డినేటర్ మన్నె జీవన్, తెలంగాణ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుందన్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్ధన్, రాష్ట్ర కార్యదర్శి శివ కార్తికేయ, జీవన్ రాథోడ్, నాయకులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ మాట్లాడుతూ బంగారు తెలంగాణగా మారుస్తామని ఆనాడు ప్రగల్భాలు పలికిన కేసీఆర్ ఏనాడు కూడా పేద విద్యార్థుల పక్షాన ఆలోచించలేదని,నేడు సీఎం రేవంత్ రెడ్డి, మహేష్ గౌడ్ ఇద్దరు కూడా బడుగు, బలహీన వర్గాల పిల్లలకు కార్పొరేట్ విద్యను అందించేందుకు కంకణం బద్ధులైనారని అన్నారు. నాడు పిల్లలకు ఆహారం, కిట్స్ కూడా పంపిణీ చేయలేని ప్రభుత్వం, నేడు ప్రజా పాలనాలో భాగంగా సీఎం పేద పిల్లల కోసం 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను కేటాయించారు. ఎంతోమంది విద్యార్థుల ఆత్మబలిదానాల త్యాగంతోనే తెలంగాణ రాష్ట్రం సాధించామని, అదే నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి వారిని సన్నబియ్యం, కిట్స్, బుక్స్ పంపిణీకి చర్యలు తీసుకుంటున్నారు. పాఠశాల విద్యార్థుల తరపున ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో సీఎం, టీ పీసీసీ అధ్యక్షుడి కి ధన్యవాదాలు తెలిపారు.

## నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయలేని బీజేపీ నేతలకు విమర్శలు చేసే అర్హత లేదు

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నేత గాదె శివచౌదరి**



కూకట్ పల్లి, జూన్ 18 (ప్రజా జ్యోతి) :తెలంగాణ ప్రజలు చెల్లించే పన్నుల ద్వారా వచ్చిన ఆదాయంలో కొంత భాగాన్ని కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకే తిరిగి ఇవ్వడం తెలిసిందేనని, ఈ విషయాన్ని కేంద్ర మంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ తెలుసుకోవాలని కూకట్‌పల్లి యువ కాంగ్రెస్ నాయకుడు గాదె శివచౌదరి సూచించారు.తెలంగాణకు కేంద్ర బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించడం లేదని, ఆ విషయాన్ని పార్లమెంటులో బండి సంజయ్ ప్రశ్నించాలని కోరారు. పేదలకు తెలంగాణలో సన్న బియ్యం పథకం కేంద్ర సహాయంతోనో లేదో ప్రశ్నించకండి. దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా కూడా సన్న బియ్యం పంపిణీ జరగడం లేదు. ఇది బీజేపీకి చెందిన రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమేనని ఆయన విమర్శించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి అధ్వర్యం కాంగ్రెస్ సర్కారు సన్న బియ్యం పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తోందని అన్నారు. ఇది పేదలపై గల ప్రేమను, సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధతను చూపించే ఉదాహరణ. బీజేపీ నాయకులు ఇలాంటి ధైర్యవంతమైన నిర్ణయాలు తీసుకోలేకపోతే, కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం అనవసరం అన్నారు. మేమే పంచుతున్నామని చెప్పడమే కాదు నిజంగా పంచగల గుణం ఉండాలి. మాటలు కాదు, చేతల్లో విశ్వాసం ఉండాలి అంటూ బీజేపీపై శివ చౌదరి విమర్శలు గుప్పించారు.

## కూకట్ పల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**రెవెన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డి కి వినతి పత్రం అందించిన బండి రమేష్**



కూకట్ పల్లి, జూన్ 18 (ప్రజా జ్యోతి) : నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసమై టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ రెవెన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ బోర్డ్ ఎండి గౌతమ్ ను బుధవారం వారి కార్యాలయాల్లో కలిశారు. ప్రధానంగా నియోజకవర్గ పరిధిలోని కెపిహెచ్బి కాలనీ గృహ సముదాయాల రిజిస్ట్రేషన్లు ఎప్పటినుంచో పెండింగ్ ఉండడాన్ని రమేష్ వారి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్థానిక నివాసుల సౌకర్యార్థం వాటిని రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం హై లెవెల్ కమిటీని నియమించాలని వారిని రమేష్ కోరారు. హౌసింగ్ బోర్డు ఇళ్ళు లబ్ధిదారులకు కేటాయించి సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ రిజిస్ట్రేషన్స్ కాకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. 630 అల్పాదాయ వర్గాల గృహాలతోపాటు, 270 సంపూర్ణ గృహాలు హిందూ ప్రాజెక్టులోని విల్లాలు, ఫ్లాట్స్, మంజీరా ఫ్లాట్స్ కేవలం చిన్న చిన్న కారణాలతో రిజిస్ట్రేషన్స్ ఆగిపోయాయన్నారు. అలాగే జేఎన్టీయూ పక్కన ఉన్న సాయి నగర్ ప్లాట్స్ రిజిస్ట్రేషన్ చిద్కో ప్రాజెక్ట్ విషయంలోనూ త్వరితగతిన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ మేరకు వారికి వినతిపత్రం సమర్పించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు తగు సూచనలు ఇచ్చినట్లు రమేష్ పేర్కొన్నారు.

# లింగంపల్లి డివిజన్ నూతన కార్యవర్గ నియామక కార్యక్రమంలో పాల్గొన్న రవికుమార్ యాదవ్

### వికసిత్ భారత్ లక్ష్యం పై కార్యశాల



శేరిలింగంపల్లి, జూన్ 18 (ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వ 11 ఏళ్ల సుపరిపాలన లో జరిగిన అభివృద్ధి, సంస్కరణలు, సంక్షేమం గురించి ప్రతి బూత్ లో పర్యటించి వివరించాలి.పార్టీ పదవులలో నియమితులైన ప్రతి ఒక్కరు,డివిజన్ సమస్యలపై,పార్టీ బలోపేతానికి తోడ్పడ్డాలని సూచించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ బుధవారం మసీద్ బండ కొండాపూర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో లింగంపల్లి డివిజన్ ప్రభారి రామరాజు, కంటెస్టెంట్ కార్పొరేటర్ కర్చర్ల ఎల్లేష్, నియోజకవర్గ కో కన్వీనర్ మణిభూషణ్, డివిజన్ అధ్యక్షులు భీమని కిషోర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డివిజన్ నూతన కార్యవర్గం ప్రకటన,వికసిత్ భారత్ లక్ష్యం పై కార్యశాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని నియమితులైన వారందరికీ నియామక పత్రాలు అందజేత,వికసిత్ భారత్ లక్ష్యం పై దిశానిర్దేశం చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ... మన దేశంలో అధికారాన్ని చేపట్టి 11 ఏళ్ల సుపరిపాలన పూర్తైన నేపథ్యంలో ప్రతి బూత్ లోనీ కార్యకర్తలు పర్యటించి మన మోదీ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, సంస్కరణలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు, అలాగే రెండురోజుల్లో రాబోయే యోగా దినోత్సవ కార్యక్రమాన్ని ప్రతి డివిజన్, ప్రతి బూత్ లో నిర్వహించాలన్నారు,రాబోయే రోజుల్లో జరగబోయే జిహెచ్ఎంసి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు గాని ఏ ఎన్నిక జరిగిన గెలుపే లక్ష్యంగా పనిచేసి భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయాలని కోరారు,పదవులు పొందిన ప్రతి ఒక్కరూ కాలనీ సమస్యలపై,ప్రజా సమస్యలపై అధికార పార్టీని ఎప్పటికప్పుడు అభివృద్ధి విషయంలో నిలదీస్తూ,అందరూ సమిష్టిగా కలిసికట్టుగా పనిచేయాలన్నారు, డివిజన్ కు సంబంధించిన కమిటీలను,శక్తి కేంద్ర ఇన్చార్జిలను నియమించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు,బుధవారం డివిజన్ లో పదవులు చేపట్టిన ఉపాధ్యక్షులు కౌసల్య, అరుణ్ యాదవ్,రాజేష్,శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు అఖిల్,సురేష్,కార్యదర్శులు స్వాతి, లక్ష్మణ్,ఎల్లేష్,సిద్దు,కోశాధికారి సంజీవ్ రెడ్డి కి,బాధ్యతలు చేపట్టిన డివిజన్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు రాజుశెట్టి, సీనియర్ నాయకులు రమేష్,సోమయ్య యాదవ్,నరసింహ,శాంతిభూషణ్ రెడ్డి, మారం వెంకట్, భరత్, ప్రభాకర్, విజయ లక్ష్మీ, మఖన్ సింగ్, జ్యోతి,అజయ్, సతీష్, నాగరాజు,డివిజన్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ తడి చెత్త, పొడి చెత్త గా వేరుచేసి చెత్త బండ్లలో వేయాలి

### బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర

### 100 రోజుల ప్రణాళికలో భాగంగా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో తడి చెత్త పొడి చెత్త హానికర చెత్త పై కాలనీలో అవగాహన

### పాల్గొన్న బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు










రాజేంద్రనగర్, జూన్ 18 (ప్రజా జ్యోతి) ప్రతి ఒక్కరూ తడి చెత్త, పొడి చెత్త గా వేరుచేసి చెత్త బండ్లలో వేయాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో తడి చెత్త పొడి చెత్త హానికర చెత్త పై ఆదర్శనగర్ కాలనీలో అవగాహన కల్పించి, వినాయక నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ చేసే ప్రక్రియను, టాయిలెట్స్ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించిన బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు.

ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్ రవి, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గడ్డం వివేక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సంస్కృతి ఎవెన్యూ జనరల్ సెక్రటరీ కే శ్రీనివాస్



కూకట్ పల్లి, జూన్ 18 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల తెలంగాణ రాష్ట్ర భూగర్భ గనులు, కార్మిక, ఉపాధి కల్పన, ఫ్యాక్టరీస్ శాఖ మంత్రిగా డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని నియమించిన సంగతి విధితమే. బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వినుకొండ శ్రీధర్ పటేల్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాజుల రామారావు డివిజన్ పరిధిలోగల సంస్కృతి ఎవెన్యూ జనరల్ సెక్రటరీ కూరుకొండ శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర భూగర్భ గనులు, కార్మిక, ఉపాధి కల్పన, ఫ్యాక్టరీస్ శాఖ మంత్రిగా డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పదవి బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా హైదరాబాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో వారి ఛాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రుద్ర, బాలరాజ్, కే నరేందర్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## రుణాలు సకాలంలో చెల్లించాలి

### నాబార్డ్ డిసిఓ సుధాకర్

### నాబార్డ్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు






చేవెళ్ల జూన్ 18(ప్రజా జ్యోతి): సొసైటీ యందు రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించాలని నాబార్డ్ డిసిఓ సుధాకర్ అన్నారు. బుధవారం చేవెళ్ల సహకార సంఘం కార్యాలయంలో సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి అధ్యక్షతన నాబార్డ్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాబార్డ్ డిసిఓ సుధాకర్, డిడిఎం హర్ష, డిసిసిబి ఎఫ్ ఎల్ సి లక్ష్మీకాంత్ డిసిఓ అధికారి నాగేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సొసైటీలో రుణాలు పొందిన రైతులు సకాలంలో చెల్లించి సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సకాలంలో రుణాలు చెల్లిస్తే ఉత్తమ ఖాతాదారునిగా ఎంపిక చేస్తామని తెలిపారు. ఉత్తమ ఖాతాదారులుగా ఎంపికైన అత్తెలి మధుసూదన్ రెడ్డి అర్ధ గిరీష్ రెడ్డి మెడికల్ షాప్ ఆనందులను సన్మానించి ఉత్తమ ఖాతాదారు అవార్డు అందించారు. అనంతరం సొసైటీ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ బాలకృష్ణ కార్యదర్శి వెంకటయ్య డైరెక్టర్లు పైండ్ల మధుసూదన్ రెడ్డి ప్రతాపరెడ్డి శ్యామలయ్య నర్సింలు రాములు సొసైటీ సిబ్బంది రైతులు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఆదేశానుసారం వసతి గృహ పరిశీలన

**పల్లె దవఖానగా అందుబాటులోకి రానున్న వసతిగృహం**

**వసతి గృహాన్ని పరిశీలించిన పంచాయతీ రాజ్ డీఈ శ్రీనివాసరావు**



**యాచారం, జూన్ 18 (ప్రజాజ్యోతి):** ఏళ్ల తరబడిగా వృధాగా నిరుపయోగంగా పడి ఉన్న వసతి గృహ భవనానికి త్వరలోనే ఉపయోగం లభించనుంది. గతంలో విద్యార్థులకు అందుబాటులో ఉన్న వసతి గృహము ప్రస్తుతం వైద్య ఆరోగ్య సేవలకు అందుబాటులోకి రానుంది. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఆదేశానుసారం మేడిపల్లి నక్కర్తలోని వసతి గృహాన్ని బుధవారం పంచాయతీరాజ్ డిఈ శ్రీనివాస్ రావు సందర్శించి పరిశీలించారు. గ్రామంలోని పలువురి విన్నపం మేరకు వసతి గృహ భవనాన్ని పల్లె దవఖాన లేదా ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంగా అందుబాటులోకి తెచ్చేందుకై చర్యలు చేపడుతున్నామన్నారు. వసతి గృహంలో విద్యుత్ ఇతర మైనర్ మరమ్మతులు చేయాల్సి ఉందని మరమ్మతుల కోసం త్వరలోనే ఎమ్మెల్యే ద్వారా కలెక్టర్ కు నివేదికను అందజేయనున్నట్లు చెప్పారు. మరమ్మతుల అనంతరం భవనాన్ని వైద్య సేవలకై ఉపయోగంలోకి తేనున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి లిక్కి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ బోడ కృష్ణ, పిఆర్జి ఫౌండేషన్ అధ్యక్షులు పి రవీందర్ గుప్తా, కారోబార్ రమేష్ డిఈ శ్రీనివాస్ వెంట నున్నారు.

## ట్రైనీ ఐఈఎస్ అధికారుల సందర్శన



**యాచారం, జూన్ 18 ( ప్రజాజ్యోతి):** ట్రైనీ ఐఈఎస్ అధికారులు శిక్షణలో భాగంగా బుధవారం గడ్డమల్లయ్యగూడ గ్రామపంచాయతీని సందర్శించారు. ట్రైని అధికారులంతా మాజీ ప్రజా ప్రతినిధులుగాను వ్యవహరించారు. సర్పంచ్ గాను ఉప సర్పంచ్ గాను స్వయం సహాయక సంఘాల సభ్యులుగా వ్యవహరించారు. ఈ క్రమంలో డంపింగ్ యార్డ్, పల్లె ప్రకృతి వనం, నర్సరీని సందర్శించడంతోపాటు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం ద్వారా ఉపాధి హామీ పనులపై చర్చించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొనసాగుతున్న పనులన్నీ బాగున్నాయని ప్రశంసించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మాధవరావు, ఎంపీడీవో బాలశంకర్, ఎంపీఓ శ్రీలత, ఏపీఓ లింగయ్య, ఉపాధి హామీ ఇంజనీరు శివశంకర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ స్వప్న, టీఏ మాణిక్యం ఇతరులు ఉన్నారు.

## దేశ చరిత్రలో అధికార దుర్వినియోగానికి

# పాల్పడింది కేసీఆర్ కుటుంబం

**తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించింది కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులే**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, జూన్ 18 (ప్రజా జ్యోతి)** :తెలంగాణ రాష్ట్రాన్ని ప్రస్తుత పట్టించింది కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు లేనని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మండిపడ్డారు. బుధవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఫార్ములా ఈ-కార్ రేసులో అడ్డంగా బుక్కైన కేటీఆర్ ఇప్పుడు ఎన్నికేసులైనా పెట్టుకోండి, జైలుకైనా వెళ్లడానికి సిద్ధం అని కేటిఆర్ అంటున్నారు. ఏసీబీ అడిగే ప్రశ్నలకు జవాబు చెప్పలేక నీళ్లు నములుతున్నకేటీఆర్! ఫార్ములా రేసు పేరుతో కోట్లు దొబ్బినవ్, జైలుకు వెళ్లక తప్పదు. మీరు ఏమైనా స్వాతంత్ర్య సమరయోధుడివా కేటిఆర్? మీరు అవినీతి చేస్తే, కేసులు వస్తాయ్, ఇవి లొట్టపీసు కేసులు కావు. ఇప్పుడు బావ-బామ్మర్దులతో కలిసి లొట్టపీసు కేసులకు చుచ్చు పోసుకుంటున్నారు అని ధ్వజమెత్తారు. కేటిఆర్ పేరు ఇకపై లొట్టపీసు కేటిఆర్ గా పిలవాలి అన్నారు. ఫార్ములా ఈ కార్ రేస్ స్కాంలో నేను అడిగాకే అరవింద్ కుమార్ డబ్బులు ట్రాన్స్ఫర్ చేశారని కేటిఆర్ అంటున్నారు. విచారణకు వస్తే చుచ్చు పోసుకుంటున్నారు. ఏసీబీ అధికారులకు సెల్‌ఫోన్లు ఇచ్చి నిజాయితీ నిరూపించుకోవాలి అన్నారు. దోచుకుని దబాయిస్తామంటే కుదరదు కేటీఆర్, కాంగ్రెస్ పార్టీ లేకుంటే మీకు పుట్టగతులే ఉండేవి కావు, కాంగ్రెస్ చేసిన మేలును మరిచారు. తెలంగాణ ప్రజల ధనాన్ని దోచుకున్న దొంగలు మీరు. రేవంత్ రెడ్డి పై వేసిన కేసులన్నీ ఆయన ఒక్కడే ఎదుర్కొన్నాడు. ఇప్పుడు సన్యాసి పరిపాలన సాగిస్తున్నది రేవంత్ రెడ్డి అని కేటీఆర్ వ్యాఖ్యాలు చేస్తున్నారు. వాస్తవానికి అసలైన 'సన్యాసులు' కేసీఆర్, కేటిఆర్, హరీష్ రావులే అని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గమైన చర్య, ఇతరుల హక్కులు హరించే ధైర్యం మీకు ఎవరు ఇచ్చారు? 15 రోజుల్లో 618 లీడర్ల ఫోన్లను ట్యాప్ చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం..! ఇది ప్రజాస్వామ్యమా..? ఇది గోప్యత హక్కుల మీద దాడికాదా..? కేటీఆర్..ఇలాంటి చిల్లర పనులు చేయాలని ఆలోచన ఎలా వచ్చింది మీకు? అధికారంలో ఉండగా మీరు చేసింది అభివృద్ధి కాదు, ఓటమిని భయపడి రాజకీయ కుట్రలు. తెలంగాణ సమాజం మీ దుర్బుద్ధిని ఎప్పటికీ క్షమించదు. ఇప్పటికే ప్రజలు బుద్ధి చెప్పేశారు. ఇంకెన్ని పాపాలు బయట పడతాయో చూడాలి అన్నారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుందని కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నోసార్లు చెప్పాడు కానీ అది అభివృద్ధి వైపు కాదు వీళ్ళు చేసిన అరాచకాల వైపు అని ఇప్పుడు అర్థమైంది. పదేళ్ల మీ అవినీతి, అరాచకాలు, దాడులు, దౌర్జన్యాలు, సెటిల్మెంట్లు ఒక ఎత్తైతే. పోలీస్ మాఫియా, ఫోన్ ట్యాపింగ్, బెదిరింపులు, అక్రమ కేసులు, బలవంతపు పార్టీ ఫండింగులు మరో ఎత్తు. అభివృద్ధిలో, ప్రజా సంపాదన సృష్టిలో ముందు వరసలో ఉండాల్సిన రాష్ట్రం ఈరోజు మీ వల్ల బజారులో నిలబడింది. నాటి రాచరిక వ్యవస్థలను తలదాన్నేలా కల్వకుంట్ల రాచరిక వ్యవస్థను ఏర్పాటు చేయడం మీ కుటుంబానికే సాధ్యమైంది. 2023 ఎన్నికలకు ముందు దాదాపు 650 మంది సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు ఫోన్లు ట్యాప్ అయ్యాయి. ఫోన్లు ట్యాప్ చేసి ప్రతిపక్ష నేతలు మాత్రమే కాదు..సొంత పార్టీ మహిళల వ్యక్తిగత సంభాషణలు సైతం విన్నారు అని అన్నారు. దేశ చరిత్రలో మునుపెన్నడూ లేని అధికార దుర్వినియోగానికి కేసీఆర్ ఫ్యామిలీ పాల్పడినట్లుగా దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంది అన్నారు. అలాగే కాంగ్రెస్ శ్రేణులు ఎవరైనా నేతలు మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులు వచ్చినప్పుడు, కేవలం కాంగ్రెస్ కండువాలు మాత్రమే కప్పాలి అని, రామరాజు కాటన్, దేవాలయాల్లో కప్పే కండువాలు

రాజకీయ వేదికపై పెట్టొద్దు అని మనది వందేళ్ల చరిత్ర ఉన్న కండువా దాన్ని మనం గౌరవించాలి అని మనపై జరుగుతున్నవి రాజకీయ దాడులే ప్రతి కార్యకర్త గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్‌కి శుభాకాంక్షలు

**మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసిన కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ సభ్యులు.**

**అనంతరం కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ స్థలము, భవన నిర్మాణం కొరకు వినతి పత్రం అందజేత**




**కూకట్ పల్లి, జూన్ 18 (ప్రజా జ్యోతి) :** టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా నియమితులైన కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ ని కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ స్థలము భవన నిర్మాణం కొరకు కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్ ని కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గం కమిటీ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ స్థలము, భవనం లేక ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా విలేకరులు ప్రెస్ మీట్లు, యూనియన్ మీటింగులు, సమస్యల గురించి చర్చించుకుందామంటే సరైన షెల్టర్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. ఇక్కడ విలేకరుల ఐక్యతా లోపమో మరి ఇంకేదైన కారణమో ఇప్పటి వరకు ఏ విలేకరి ప్రెస్ క్లబ్ కొరకు ఆలోచన చేయలేదు. అలాగే విలేకరులను సంఘటితం చేయలేక పోయారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమాజ హితం కోసం పనిచేసే జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ ను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించుకుని, జర్నలిస్టులకు అందుబాటులోకి వెంటనే తీసుకువస్తానని, అలాగే జర్నలిస్టులందరికీ సమాజంలో గౌరవప్రదంగా జీవించేలా చర్యలూ తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు (జివిఆర్), ఏఎంసీ చైర్మన్ పుష్ప రెడ్డి, పిడికిడి గోపాల చౌదరి, కూకట్ పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ కోశాధికారి పుట్టి నగేష్, జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు, సుజాత, సభ్యులు శైలజ, అనిల్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# ఔట్‌డోర్ అడ్వర్టైజింగ్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం



**సోమాజిగూడ,జూన్18(ప్రజాజ్యోతి):** 2005 నుండి జిహెచ్ఎంసి పరిధిలో కొత్త హోర్డింగ్‌లకు అనుమతులు ఇవ్వలేదు. రికార్డుల ప్రకారం జీహెచ్ఎంసీ పరిధిలో మొత్తం 2,400 హోర్డింగులు ఉన్నాయి. ఈ హోర్డింగ్‌లపై ప్రకటనల ద్వారా జిహెచ్ఎంసి కి ఏడాదికి రూ.30 కోట్ల ఆదాయం సమకూరేదని తెలంగాణ అవుట్ డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రకటనల పన్నులు కాకుండా, హెచ్ఎండీఏ, జలమండలి, పోలీస్ డిపార్ట్‌మెంట్ వంటి ప్రభుత్వ విభాగాలు మా వంటి ప్రకటనల ఏజెన్సీలకు హోర్డింగ్‌ల ఏర్పాటుకు ప్రాపర్టీని లీజుకు ఇవ్వడం ద్వారా జీహెచ్ఎంసీ అదనంగా మరో రూ.10 కోట్ల ఆదాయాన్ని ఆర్జించేది. 2005 తర్వాత జిహెచ్ఎంసి పరిధులు విస్తరించాయి. కానీ, విస్తరించిన ప్రాంతాలలో కొత్త హోర్డింగ్‌ల ఏర్పాటుకు అనుమతులు జారీ చేయలేదు. జీహెచ్ఎంసీ (ఓఆర్ఆర్) వరకు విస్తరించిన పరిధుల వరకు అనుమతులు ఇచ్చి ఉంటే ఇప్పటికి ఇంచుమించుగా 10,000 హోర్డింగ్‌లు అందుబాటులో ఉండాలి. వీటి ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి ప్రకటనల పన్ను ఆదాయం సుమారు రూ.250 కోట్ల నుంచి రూ.300 కోట్ల వరకు రాబడి ఉండేదని అన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో 2020కి ముందు రిజిస్టర్ అయిన అడ్వర్టైజింగ్ ఏజెన్సీల సంఖ్య 209గా ఉండగా, రిజిస్టర్ కాని ఏజెన్సీలు 200 వరకు ఉన్నాయి. గత ప్రభుత్వం 2020 ఏప్రిల్ 20న జీవో నంబర్ 68 తీసుకురావడంతో జిహెచ్ఎంసి పరిధుల్లోని అన్ని హోర్డింగ్‌లను తొలగించారు. ఫలితంగా హోర్డింగ్ ప్రకటన ఆదాయం సున్నాకు పడిపోయింది. పర్యావసానంగా 209 రిజిస్టర్డ్, 200 రిజిస్టర్డ్ కాని ఏజెన్సీలకు ఉపాధి లేకుండాపోయింది. ఏజెన్సీలు దివాలా తీయాల్సి వచ్చిందన్నారు. జీవో నంబర్ 68 జారీ చేసిన తర్వాత, హోర్డింగ్స్ మినహా ఇతర మాధ్యమాల ద్వారా జిహెచ్ఎంసి  సుమారుగా రూ.8-10 కోట్ల (బస్ షెల్టర్లు, మెట్రో మీడియా, పాదాచార వంతెనలు (ఫోబ్స్), గొడుగులు) ఆదాయం మాత్రమే పొందింది. అయితే, కొన్ని చట్టపరమైన సమస్యల కారణంగా ఈ రాబడిని కూడా జీహెచ్ఎంసీ ప్రస్తుతం కోల్పోతోంది. గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత ప్రభుత్వానికి కూడా అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రచారాలు నిర్వహించాం. ప్రస్తుతం హోర్డింగ్ మీడియా అందుబాటులో లేకపోవడంతో అన్ని కార్పొరేట్‌లు, చిన్నచిన్న వ్యాపార డెవలపర్లు హైదరాబాద్ వంటి మహా నగరంలో వారి బ్రాండ్ విలువను, వారి ఉత్పత్తులను ప్రచారం చేసుకోలేకపోతున్నారు. గుత్తాధిపత్యం, అధిక సుంకాలతో మీడియాను కట్టడి చేయడమే ఇందుకు కారణాలు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే, మా మీడియాకు సంబంధించి కొత్త ప్రకటన విధానాన్ని తీసుకురావాలని అభ్యర్థిస్తూ 2024న డిసెంబర్ 11న ప్రజాదర్బార్, ముఖ్యమంత్రి కార్యాలయంలో టిఓఎంఓ అసోసియేషన్ ఒక నివేదన పత్రాన్ని అందించిందన్నారు. చిన్న సైజు మోనో యూని పోల్ హోర్డింగ్‌ల డిస్ప్లే సైజు 30'%ఇ%30', రూఫ్ టాప్ హోర్డింగ్‌లు 3వ అంతస్తు వరకు డిస్‌ప్లే సైజు 50'%ఇ%25', గరిష్ఠంగా 1000 అడుగులతో వాల్ డ్రాప్ హోర్డింగ్‌లు వంటి వివరాలతో పాటు ఆర్థిక ఆదాయ సమాచారం పొందుపరిచామన్నారు. 2024 జనవరిలో ఔట్‌డోర్ అడ్వర్టైజ్‌మెంట్ పరిశ్రమను కాపాడేందుకు సమగ్ర ప్రకటనల విధానాన్ని తీసుకురావాలంటూ జీహెచ్ఎంసీ కమిషనర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ, సీఎం ప్రత్యేక కార్యదర్శిలకు కూడా లేఖను సమర్పించాం. 2024 జనవరి నెలలో హైదరాబాద్ నగర ఇన్‌చార్జ్ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారిని కూడా కలిశాం.

మా సమస్యలను వివరించాం. విన్నప పత్రాన్ని కూడా అందజేశాం. సానుకూలంగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఒక లేఖ రాశారు. ఆ తర్వాత ముగ్గురు నలుగురు మంత్రులను కలిశాం.

అయినప్పటికీ ప్రకటనల విధానం ఇంకా పెండింగ్‌లోనే ఉంది. జీహెచ్ఎంసీ పరిధులను ఔటర్ రింగ్ రోడ్ వరకు విస్తరించనున్నట్లు ప్రకటించిన వెంటనే కూడా మేము మళ్లీ, పూర్తి ఆర్థిక వివరాలతో కూడిన గ్రాఫికల్ చార్ట్‌తో కూడిన రిప్రజంటేషన్‌ను ప్రభుత్వానికి సమర్పించాం.

జీహెచ్ఎంసీ పరిధుల్లో అన్ని రకాల మీడియాను అనుమతిస్తే ప్రభుత్వానికి ఏడాదికి సుమారు రూ.200 కోట్ల నుంచి రూ.300 కోట్ల వరకు ప్రకటనల పన్ను ఆదాయం రావచ్చని వివరించామన్నారు.

# బి.ఎస్.పి రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా గ్యార మల్లేష్ నియామకం

**అబ్దుల్లాపూర్ మెట్టు జూన్ 18 (ప్రజా జ్యోతి)** బుధవారం రంగారెడ్డి జిల్లా ముఖ్య కార్యకర్తల అత్యవసర సమావేశం బేహన్జి కుమారి మాయావతి నాయకత్వాన్ని బలపరుస్తూ రాష్ట్ర అధ్యక్షులు మందా ప్రభాకర్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లాలోని జిల్లా కమిటీ పదాధికారులు ఏడు అసెంబ్లీల పదాధికారుల సమావేశం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి శ్రీ లింగంపల్లి యాదగిరి హాజరై మాట్లాడుతూ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో 13 సంవత్సరాలుగా బహుజన సమాజ్ పార్టీకి ఎన్నో సేవలు అందించిన గ్యార మల్లేష్ ను రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా గ్యార మల్లేష్ మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ బలోపేతం కోసం భారత రాజ్యాంగం రక్షణ కోసం బహుజనులకు రాజ్యాధికారం కోసం బీసీలకు న్యాయబద్ధమైన 60% రిజర్వేషన్ ల కోసం, ప్రభుత్వ విద్యా, వైద్యం, ఉపాధి కోసం శక్తి వంచన లేకుండా పని చేస్తానని ప్రమాణం చేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీ గ్యార జగన్, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జిలు దొడ్డి శ్రీనివాస్, బండారి రవికుమార్ ముదిరాజ్, జిల్లా కమిటీ సభ్యులు మరియు 7 అసెంబ్లీ ల నాయకులు పాల్గొన్నారు.



# ఔట్ డోర్ అడ్వర్టైజింగ్ పై సమగ్ర ప్రకటనల విధానం ప్రకటించాలి

### డిమాండ్ చేసిన ఔట్ డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్




హైదరాబాద్, జూన్ 18 (ప్రజా జ్యోతి) : ప్రస్తుత పరిస్థితుల్లో ఔట్ డోర్ అడ్వర్టైజింగ్ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారించి, తెలంగాణలో సమగ్ర ప్రకటనల విధానం ప్రకటించాలని ఔట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్(అడ్వర్టైజింగ్ పరిశ్రమ) తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమండ్ చేసింది. బుదవారం హైదరాబాద్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ తమకు సమగ్ర ప్రకటనల విధానం కావాలని, అన్ని రకాల ఏజెన్సీలను సమానంగా పరిగణించేలా పాలసీ ఉండాలని కోరారు. హోర్డింగ్ ల పరిమాణం, ఎత్తుపై పరిమితులు, జనాభా వారీగా పన్ను వసూలు, అన్ని టెండర్లు పారదర్శకతతో బహిర్గతంగా ఉండాలని కోరారు. 5 ఏళ్ల కాలానికి అనుమతులు ఇవ్వాలన్నారు. ఏజెన్సీలకు వ్యాపార రుణాలు అందించాలని కోరారు. అన్ని ఏజెన్సీలకు సమాన అవకాశాలను కల్పించాలని విజ్ఞప్తి చేసారు. జీహెచ్ఎంసీ పరిధిలో రికార్డుల ప్రకారం మొత్తం 2,400 హోర్డింగులు ఉన్నాయని, ఈ హోర్డింగ్ లపై ప్రకటనల ద్వారా జీహెచ్ఎంసీకి ఏడాదికి రూ.30 కోట్ల ఆదాయం సమకూరేదన్నారు. ప్రకటనల పన్నులు కాకుండా, హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్, పోలీస్ డిపార్ట్మెంట్ వంటి ప్రభుత్వ విభాగాలు తమ వంటి ప్రకటనల ఏజెన్సీలకు హోర్డింగ్ ఏర్పాటుకు ప్రోపర్టీని లీజుకు ఇవ్వడం ద్వారా జీహెచ్ఎంసీ అదనంగా మరో రూ.10 కోట్ల ఆదాయాన్ని ఆర్జించేదన్నారు. 2005 తర్వాత జీహెచ్ఎంసీ పరిధులు విస్తరించాయని, కానీ, విస్తరించిన ప్రాంతాలలో కొత్త హోర్డింగ్ల ఏర్పాటుకు అనుమతులు జారీ చేయలేదన్నారు. జీహెచ్ఎంసీ(ఓఆర్ఆర్) వరకు విస్తరించిన పరిధుల వరకు అనుమతులు ఇచ్చిఉంటే ఇప్పటికి ఇంచుమించుగా 10 వేల హోర్డింగ్ లు అందుబాటులో ఉండేవన్నారు. వీటిద్వారా తెలంగాణ ప్రభుత్వానికి ప్రకటనల పన్ను ఆదాయం సుమారు రూ.250 కోట్ల నుంచి రూ.300 కోట్ల వరకు రాబడి ఉండేదన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 2020కి ముందు రిజిస్టర్ అయిన అడ్వర్టైజింగ్ ఏజన్సీల సంఖ్య 209గా ఉండగా, రిజిస్టర్ కాని ఏజెన్సీలు 200 వరకు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం 2020 ఏప్రిల్ 20న జీవో నంబర్ 68 తీసుకు రావడంతో జీహెచ్ఎంసీ పరిధుల్లోని అన్ని హోర్డింగ్లను తొలగించారన్నారు. ఫలితంగా హోర్డింగ్ ప్రకటన ఆదాయం సున్నాకు పడిపోయిందన్నారు. పర్యావసానంగా 209 రిజిస్టర్డ్, 200 రిజిస్టర్డ్ కాని ఏజెన్సీలకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. ఏజెన్సీలు దివాలా తీయాల్సి వచ్చిందని వారు ఆవేదన వ్యక్తం చేసారు. జీవో నెం.68 జారీ చేసిన తర్వాత, హోర్డింగ్స్ మినహా ఇతర మాధ్యమాల ద్వారా జీహెచ్ఎంసీ సుమారుగా రూ.8-10 కోట్ల(బస్ షెల్టర్లు, మెట్రో మీడియా, పాదాచార వంతెనలు(పోబ్స్), గొడుగులు) ఆదాయం మాత్రమే పొందిందన్నారు. అయితే, కొన్ని చట్టపరమైన సమస్యల కారణంగా ఈ రాబడిని కూడా జీహెచ్ఎంసీ ప్రస్తుతం కోల్పోతోందని వారు తెలిపారు.

# భూముల్ని నిషేధిత జాబితాలో నుంచి తొలగించాలి



### సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పీ అంజయ్య

### భూ సమస్యలు పరిష్కరించాలని రెవెన్యూ సదస్సులో నిరసన

### రెవెన్యూ సదస్సులో అధికారులకు భూ సమస్యలపై వినతి

యాచారం, జూన్ 18 ( ప్రజాజ్యోతి): కుర్మిద్ద ధర్మన్నగూడా గ్రామాల్లో బుధవారం రెవెన్యూ అధికారులు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సదస్సులో అధికారులకు సిపిఎం ఆధ్వర్యంలో భూ సమస్యలు పరిష్కరించాలని వినతి అందజేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య మాట్లాడారు. కుర్మిద్ద, తాటిపర్తి, నానక్ నగర్, మేడిపల్లి 4 గ్రామాలల్లో బలవంతంగా ఫార్మ పేరుతో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం భూములు సేకరించిందని అన్నారు. ఈ క్రమంలో 800 మంది పట్టా రైతులు 2,500ఎకరాల భూమి ఫార్మకు ఇవ్వమని నిరాకరించారని ప్రభుత్వం రైతుల అంగీకారం లేకుండానే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేసిందన్నారు. రైతులు భూములు ఇవ్వమని నిరాకరించడంతో భూములు నిషేధిత జాబితాలో ఉంచి ప్రభుత్వం ద్వారా లబ్ది పొందుతున్న రైతు బీమా, రైతు భరోసా వర్తించకుండా చేశారన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఫార్మాను రద్దు చేసి భూములు తిరిగి ఇస్తామనిని కాంగ్రెస్ నాయకులు వాగ్దానం చేశారని కాంగ్రెస్ పార్టీని గెలిపించారని అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మాట మార్చి ఫోర్త్ సిటీ పేరుతో భూముల్ని సేకరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా నిషేధిత జాబితాలోంచి భూములు తొలగించి ఆన్లైన్లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ధర్మన్నగూడలో బాండెడ్ లేబర్ 10 మంది రైతులకు గవర్నర్ పేరా పట్టాలు ఇచ్చారని గవర్నర్ పేరు ఉండటంతో ప్రభుత్వ పథకాలు వర్తించడం లేదన్నారు. రైతులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని వ్యకాసం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించి గవర్నర్ పేరు రద్దు చేయించామన్నారు.

గత కేసీఆర్ ప్రభుత్వంలో పరిష్కారం లభించలేదని భూ భారతి చట్టం ద్వారా నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా రైతులకు

పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ శ్రీమన్నారాయణ, మాజీ సర్పంచ్ భాషయ్య తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు షూస్ సాక్స్ పంపిణీ చేసిన బీవీజీ ఫౌండేషన్



### గిరిజన విద్యార్థులకు బివిజి ఫౌండేషన్ అండగా ఉంటుంది

### ఫౌండేషన్ చైర్మన్ సునీత సంపత్

తాండూర్ జూన్ 18ప్రజా జ్యోతి :- మారుమూల గిరిజన తండాల కు చెందిన విద్యార్థులకు బీవీజీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాకుడు డాక్టర్ సంపత్ కుమార్ సూచనల మేరకు తాండూరు సబ్ డివిజన్ పరిధిలోని పెద్దేముల్ మండలంలో గల గిరిజన తండాల్లోని 8 ప్రాథమిక పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న 350 విద్యార్థి విద్యార్థులకు ఫౌండేషన్ ద్వారా షూస్- సాక్స్ ఇవ్వడం జరిగిందని తాండూరు పురపాలక సంఘం మాజీ చైర్పర్సన్ డి బి జి ఫౌండేషన్ చైర్మన్ సునీత సంపత్ గుర్తు చేశారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులకు షుజు సాక్స్ ఇవ్వడంతో విద్యార్థుల్లో సంతోషం కనిపించిందన్నారు. రాజకీయాలకు అతీతంగా బీవీజీ ఫౌండేషన్ ద్వారా విద్యార్థి విద్యార్థులకు సహాయ సహకారం ఎప్పుడు ఉంటుందన్నారు. గిరిజన విద్యార్థులకు తోడ్పాటు అందిస్తే వారు సాధించలేనిది అంటూ ఏదీ ఉండదన్నారు. చిన్నారుల్లోని ముఖాల్లో ఆనందం వర్ణనాతీతమని డివిజి ఫౌండేషన్ చైర్మన్ సునిత సంపత్ సంతోషం వ్యక్తపరిచారు. ఇదేవిధంగా ఇక ముందు కూడా తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని తండావాసులకు ఏలాంటి అవసరం ఉన్న బీవీజీ ఫౌండేషన్ ని సంప్రదిస్తే ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందించడానికి మేము సిద్ధంగా ఉంటామని బీవీజీ ఫౌండేషన్ చైర్పర్సన్ సునీత సంపత్ గిరిజనులకు అభయమిచ్చారు.ఈ కార్యక్రమంలో వడ్డే శ్రీనివాస్, లాల,గాయాజ్ ,రాంశెట్టి,శ్రీకాంత్ రెడ్డి, స్థానిక ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.